# ప్రజల సమస్యలను పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
మానవతా దృక్పథంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అసైన్డ్ భూముల వివరాలపై అటవీ,రెవెన్యూ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజల సహకారంతో అసైన్మెంట్ భూముల సమస్యల పరిష్కారానికి ముందుకు వెళ్లాలని తెలిపారు.అసైన్ భూములకు ధరణి పట్టా పాస్ పుస్తకం ఉంటే మాత్రమే రైతుబంధు,రైతుబీమా వర్తిస్తుందని ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రణాళికబద్ధంగా రెవెన్యూ,అటవీశాఖ ,క్షేత్రస్థాయి అధికారులు,సర్వేయర్లు సమన్వయంతో పనిచేసి అసైన్మెంట్ భూములకు సంబంధించి వారం రోజుల్లో ధరణి లాగిన్‌లో స్పష్టంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు.అసైన్మెంట్ భూములు విషయంలో పట్టాదారు లేదా వారసుల యొక్క పేర్లు మానరతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షించి రైతులు కబ్జా ఉన్న మేరకు నివేదికలు అందజేయాలని కలెక్టర్ సూచించారు.రికార్డు,క్షేత్రస్థాయిలో పోజిషన్ పరంగా పట్టాలు ఇచ్చేందుకు వీలవుతుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.సమస్యలను సానుకూల కోణంలో పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ భూమిలో అసైన్ పట్టా కలిగి కబ్జాలో ఉంటే మాత్రమే పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అటవీ భూముల్లో కబ్జాలో ఉంటే పట్టాలు ఇవ్వడం సాధ్యం కాదనే విషయం స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్,డిటిడబ్ల్యూ కోటాజీ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి రామిరెడ్డి,డిఎస్‌హెచ్‌ఓ చక్రపాణి,ఆర్డీవో విజయ కుమారిలతో పాటు తహసీల్దారులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

-డీఈఓ రేణుకాదేవి

**వికారాబాద్,జులై 05, ప్రభాతవార్త:** జిల్లా విద్యాశాఖలోని సమగ్ర శిక్ష విభాగానికి సంబంధించిన ఎంఐఎస్ కోఆర్డినేటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఏపీఓ, ఐఇఆర్‌పి పోస్టుల ు భర్తీ చేయడానికి 1:3 ప్రకారం ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన వారి జాబితా ు బుధవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో, జిల్లాలోని మండల విద్యాధికారి కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శించిన జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 6వ తేదీ సాయంత్రం 3 గంటల లోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తెలియజేయాలని ఆమె తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## 7న లలితా సహస్ర నామ హోమం

ఆమనగల్లు, జూలై05, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కన్యకపరమేశ్వరీ ఆలయంలో జూలై7న శుక్రవారం రోజున లలితా సహస్ర నామ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త తెలిపారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సహస్ర నామ హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా అమ్మవారికి ఆరోజు పలు ప్రత్యేక పూజలు జరపనున్నారు. ఈమేరకు శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లను చేపడుతున్నట్లు అధ్యక్షులు రాంమోహన్‌గుప్త చెప్పారు. ఉదయం 7:30ని.ల నుండి అభిషేకంతో వేడుకలు ప్రారంభమై ఒంటిగంటకు అన్నప్రసాద వితరణతో ముగుస్తాయని ఆయన వెల్లడించారు. కాగా రాంమోహన్‌గుప్త కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ ఉదయం 8గంటలకు గోమాత పూజ, 9గంటలకు ప్రత్యేక పూజలు, గోత్ర నామాలు, 11గంటలకు లలితా సహస్రనామ హోమం, 11:30ని.లకు సామూహిక కుంకుమార్చన, మధ్యాహ్నం 12:30ని.లకు తీర్థ ప్రసాదాలు ఉంటాయన్నారు. సహస్రనామ హోమ వేడుకలను విజయవంతం చేసేందుకు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని రాంమోహన్‌గుప్త కోరారు.

# జిల్లాలో కుంభవృష్టి

-3.5 సెంటీమీటర్లు నమోదు -అత్యధికంగా యాలాలలో 11 సెంటీమీటర్లు
-ప్రమాదకరంగా రేళ్లగడ్డతండా స్కూలు భవనం -సంగెంఖుర్దులో ఉన్న చెక్‌డ్యామ్‌కు ఎఫెక్ట్



నీటమునిగిన చెక్‌డ్యామ్

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
ఎట్టకేలకు తొలకరి వర్షాలు ఆలస్యంగా జిల్లాను తాకాయి. ఇప్పటికే వర్షాకాలం వచ్చి నెలరోజులు గడుస్తున్నా ఒకటి, అరా జల్లులు కురిసినా ఖరీఫ్ మొలకలకు ఏ మాత్రం సరిపోలేదు. కానీ మంగళవారం రాత్రి కుండపోతకు రైతన్నలు సంబరపడిపోయారు. జిల్లాలో 3.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా యాలాల మండలంలో 11 సెంటీమీటర్లు నమోదు కావడం గమనార్హం. కొడంగల్‌లో 10, దుద్యాల, తాండూరు, ధారూర్‌లో 6 సెంటీమీటర్ల మేరకు నమోదు కాగా అత్యల్పంగా పూడూరు, నవాబ్‌పేట మండలాల్లో 2 మిల్లీమీటర్లు మాత్రమే కురిసినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షాలకు పలుచోట్ల పురాతన నివాసగృహాలు దెబ్బతిన్నట్లు సమాచారం అందింది. యాలాల మండలం రేళ్లగడ్డ తండాలో స్కూలు భవనం తాత్కాలికంగా దెబ్బతిన్నది. ముందు భాగం సజ్జలు ఊడిపడటంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. 2002లో నిర్మించిన ఈ పాఠశాల భవనంలో కాకుండా కొత్తగా నిర్మించి ప్రారంభోత్సవానికి నోచుకోలేని భవనంలోకి మార్చారు. అయితే, ఈ భవన నిర్మాణానికి సంబంధించి ఇంకా రూ.5 లక్షల బిల్లులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. స్కూలు భవనం నిర్మించిన సర్పంచ్ నాయక్ ఇటీవల చనిపోయారు. ఆయన భార్య బిల్లు కోసం ఎదురు చూస్తున్నారు. కలెక్టర్ స్పందించి బిల్లులు చెల్లించేలా అధికారులను ఆదేశించాలని తండా వాసులు కోరుతున్నారు. భారీ వర్షానికి కాగ్నా, కాకరవేణి నదుల్లోకి భారీగా వరదనీరు చేరింది.



దెబ్బతిన్న పాఠశాల భవనం

సంగెంఖుర్దు వద్ద నిర్మాణదశలో ఉన్న చెక్‌డ్యామ్‌కు స్వల్పంగా డ్యామేజీ ఏర్పడింది. రూ.8 కోట్లతో చెక్‌డ్యామ్ నిర్మిస్తున్నారు.

# 8న ప్రధాని నరేంద్రమోదీ పర్యటన

-హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో చేరుకోనున్న వైనం
-పకడ్బందీ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో అధికార యంత్రాంగం సమీక్షించిన కలెక్టర్ అమోయ్ కుమార్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాక సందర్భంగ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి మాట్లాడిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఇన్‌చార్జిడిఆర్‌ఓ చంద్రావతి, పలువురు అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 5, ప్రభాతవార్త
ఈ నెల 8వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి పర్యటనను పురస్కరించుకుని సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయంపై సమీక్షించారు. శనివారం 8న తెలంగాణలో పర్యటన సందర్భంగ ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్రమోదీ హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రధాని నరేంద్రమోదీ విచ్చేస్తున్నందున తగు ఏర్పాట్లు సిద్ధం చేయటం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి హకీంపేట్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఆ ప్రాంతంలో పకడ్బంధీగ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాని పర్యటనకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బంది, అంబులెన్స్ వైద్యబృందాలను నియమించాలని కలెక్టర్ డిఎంఅండ్‌హెచ్‌ఓకు సూచించారు. తగు పారిశుద్య కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. పలు సౌకర్యాలను సిద్దంగ ఉంచాలన్నారు. వేదికల వద్ద విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండ విద్యుత్‌శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన మంత్రి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు లేకుండ చూడాలని, ప్రోటోకాల్‌ను అనుసరించి ఎలాంటి లోటుపాట్లు లేకుండ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ చంద్రావతి, ఆర్డీఓలు రవి, మల్లయ్య, ఏసిపి రామలింగరాజు, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, డిఎఫ్‌ఓ జానకిరామ్, డిఎస్‌ఓ తనుజ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఓటింగ్ శాతం పెరగాలి : కలెక్టర్ అమోయ్ కుమార్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 5, ప్రభాతవార్త
జిల్లా వ్యాప్తంగ ఓటింగ్ శాతం పెరగాలని, వచ్చే అక్టోబరు 1వ తేదీ నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటురుగా నమోదు కావాల్సిన అవసరం ఉందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ చంద్రావతితో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా రూపకల్పనపై కలెక్టర్ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ అక్టోబరు 1వ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన వారు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఓటరు జాబితా పరిశీలనలో భాగంగ చేపట్టిన ఇంటింటి విచారణ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి తప్పులు లేకుండ స్పష్టమైన ఓటరు జాబితాని రూపొందించాలని 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు కావటానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులు తమ వంతుగ స్వీయ బాధ్యతతో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని యువతను ఓటరుగా నమోదు చేసుకోవటానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల పకడ్బంధీగ నిర్వహించాలన్న లక్ష్యంతో పాటు ఓటు హక్కు వినియోగంలో అవతవకలు అరికట్టటంపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించిందని ఆయన అన్నారు. ఫారం 6-బి ద్వారా ఓటర్లు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవటంతో పాటు అర్హులైన నూతన ఓటరుగా నమోదు చేసుకోవటానికి, ఓటర్ల జాబితాలో చనిపోయినా, వెళ్లిపోయిన, డూప్లికేట్ కార్డు ఓటర్ల తొలగింపునకు ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు. పోలింగ్ కేంద్రానికి దూరంగ ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రానికి మార్చుకునే విధంగ అవకాశం కల్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల పూర్తి స్థాయిలో బూత్‌లెవల్ ఏజెంట్లు ఇంటికి వెళుతున్న సందర్భంగ చనిపోయిన, రెండు ఎపిక్ కార్డులు కల్గి ఉన్నా వాటి వివరాలను గుర్తించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నూతనంగ నమోదు అయిన ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగ నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని ఓటరు జాబితాలో పేర్లు తప్పులు ఉన్నా వాటిని సవరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులుకు ఎటువంటి ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీనివాస్‌మూర్తి, కలెక్టరేట్ సూపరిండెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 5 నుండి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

-అధికారి మల్లేశం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్ హైదరాబాద్‌నందు సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ కోచింగ్‌కై దరఖాస్తు చేసుకున్న వారు జూలై 5వ తేది నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎన్.మల్లేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాత పరీక్షను హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్‌లోని యూనివర్సిటీ పీజి కాలేజీ,దోమల్ గూడలోని ఏ.వి కాలేజీ, నాంపల్లిలోని సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయ,కోఠిలోని విమెన్స్ కాలేజీలలో మరియు జూలై 9వ తేదిన ఉదయం 10 : 30 గంటల నుంచి మధ్యాహ్నం 1 : 30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు.100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష,40 ప్రశ్నలు కలిగిన సి-శాట్ పరీక్ష మొత్తం - 140 ప్రశ్నలు కలిగిన ఈ పరీక్షను రాసేందుకు సమయం మూడు గంటలు అని తెలియజేశారు.పరీక్షా కేంద్రాలలోకి ఉదయం 10 గంటల నుంచి అనుమతిస్తారని,పరీక్ష మొదలలైన తరువాత అనగా 10 : 30 గంటల తర్వాత అనుమతించరని తెలిపారు.ఓఎంఆర్ ఆన్సర్ షీటులో గడులను నింపేందుకు బ్లాక్ బాల్ పెన్‌ను అభ్యర్థులు తమతో తీసుకుని రావాల్సి ఉంటుందని తెలిపారు.కాబట్టి ఇట్టి పరీక్షకై దరఖాస్తు చేసుకున్న వికారాబాద్ జిల్లా అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ టిఎస్ఎస్ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌ను సందర్శించవలెనని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్.మల్లేశం తెలిపారు.

# రాష్ట్రమిచ్చిన త్యాగధనుల కుటుంబంపై నిందలా?

-రాహుల్‌గాంధీపై ఆరోపణలు చేస్తే పుట్టగతులుండవ్
-బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగిన వీర్లపల్లి శంకర్



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

కొత్తూర్, జూలై 5, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ, త్యాగధనుల కుటుంబంపై నిందలు వేస్తే బీఆర్ఎస్ పార్టీ కాలగర్భంలో కొట్టుకుపోతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం కొత్తూర్ పారిశ్రామికవాడలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రాల కోసం విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూడలేకనే తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రమిచ్చిందనే విషయాన్ని మరువద్దన్నారు. ఖమ్మం జనగర్జన సభకు తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన అశేష కాంగ్రెస్ జనవాహినిని అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన, కుట్రలు, కుతంత్రాలు పన్నిన పోలీసులచేత అరెస్టులు చేయించిన కాంగ్రెస్ కార్యకర్తలు అదరకుండా, బెదరకుండా సంద్రంలా కదిలివచ్చి ఖమ్మం జనసభను దిగ్విజయం జేశారన్నారు. కార్యకర్తల జనసమూహాన్ని చూసి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలకు వణుకు పుట్టిందని, సభ విజయంను జీర్ణించుకోలేక కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో బీఆర్ఎస్ నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వంటివి పదవులు పొంది అందినంత దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశ సమగ్రత కోసం, దేశ ప్రజలను ఎకతాటిపైకి తెచ్చేందుకు రాహుల్‌గాంధీపై కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక 4500 కిలోమీటర్లు పాదయాత్ర చేవారని, పాదయాత్రలో జనం అడుగడుగునా బ్రహ్మారథం పట్టారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి పల్లెబాట

-జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

షాబాద్, జూలై 5, ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెపల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తిర్మలాపూర్, రేగడిదోస్వాడ, మక్తగూడ గ్రామాల్లో పల్లెపల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....తిర్మలాపూర్ గ్రామస్థుల చిరకాల కోరిక గ్రామానికి తారు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో గ్రామానికి తారు రోడ్డు వేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానన్నారు. నాగర్‌గూడ నుండి రేగడిదోస్వాడ వరకు డబుల్ రోడ్డు మంజూరు అయినట్లు తెలిపారు. రేగడిదోస్వాడ నుండి బొబ్బిలిగామ మధ్యలో ఉన్న రోడ్డు మధ్యలో కల్వర్టును కట్టిస్తామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు, ఇంకా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు పీసరి సతీష్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్లు వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మల్లేష్, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ పార్వతమ్మ, నాయకులు లక్ష్మయ్య, ఆవాంఛదేవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల ముమ్మర దాడులు

-రూ.16,180 నగదు,6 సెల్‌ఫోన్‌లు స్వాధీనం
-6గురిపై కేసు నమోదు: ఎస్సై రవిగౌడ్

కొడంగల్,జూలై 5ప్రభాతవార్త
కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలో పేకాట స్థావరాలపై ఎస్సై రవిగౌడ్ అద్వర్యంలో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు.గ్రామంలో పేకాట అడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. గ్రామంలోని ఓ కోటలో పేకాట ఆడుతున్న 6గురిని పట్టుకొని పట్టుకొని వారి నుంచి రూ.16,180 నగదుతో పాటు 6 సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకొని కేసు నమోదుతో పాటు వారిని అరెస్టు జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుత మండల పరిధిలో ఎక్కడైనా పేకాట,జూదం అడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## కలెక్టర్ నిర్ణయంతో అక్రమ ఇసుక మాఫియాకు చెక్

-అందుబాటు ధరతో ఇసుక లభ్యం
-పర్మిట్ల జారీతో 45 రోజుల్లో రూ.12 లక్షల ఆదాయం

**యాలాల జులై 5,ప్రభాతవార్త :** అక్రమ ఇసుక తవ్వకాలకు కెరాఫ్ అడ్రస్‌గా మారిన యాలాల మండలం గత నెలన్నర రోజులుగా స్తబ్దుగా మారింది.మండల పరిధిలోని కాగ్నా,కాక్రవేణి నదుల్లోంచి నిత్యం రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగేది.ఈ క్రమంలో ఇటీవలే జిల్లా కలెక్టర్ ఇసుక తరలింపుపై తీసుకున్న నిర్ణయంతో అక్రమ ఇసుక రవాణాకు కళ్లెం పడడంతో పాటు ప్రభుత్వానికి భారిగా ఆదాయం సమకూరుతోంది.కాగ్నా,కాక్రవేణి నదుల్లోంచి ఇసుక తరలింపునకు కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు.ప్రభుత్వ,ప్రైయివేటు పనులకుగాను ఇసుక అవసరమైన వ్యక్తులు నదుల్లోంచి ఇసుక తరలించాలంటే రూ.6వందలు కలెక్టర్ వికారాబాద్ పేరుపై( డిడి) డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి.అక్కడి అధికారులు సదరు వ్యక్తులకు అవసరమైన ఇసుకను నదుల్లోంచి తరలించేందుకు పర్మిట్‌లు జారీ చేస్తున్నారు.అయితే పనులతో పాటు ఇసుక తరలించే ట్రాక్టర్‌నకు సంబంధించిన పత్రాలు,డ్రైవర్ లైసెన్స్ తదితర వాటిని నిశితంగా పరిశీలించిన తహాశీల్దార్ కార్యాలయ అధికారులు ఇసుక తరలింపునకు అనుమతులు జరీ చేస్తున్నారు.ఈ ప్రక్రియతో గత 45 రోజుల్లో యాలాల మండల తహాశీల్దార్ కార్యాలయం నుంచి సుమారు రూ.12 లక్షల వరకు ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు సమాచారం.ఒకప్పుడు ప్రభుత్వానికి దమ్మిడి సెస్సు చెల్లించకుండా అక్రమార్కులు ఇసుక తరలించేవారు.పగలు రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా నదుల్లోంచి ఇసుక తరలించడంతో ప్రభుత్వానికి చిల్లి గవ్వకూడా ఆదాయం వచ్చేది కాదు.అనుమతులు తీసుకొని ఇసుక తరలించాలనే కలెక్టర్ నిర్ణయంతో ప్రభుత్వానికి కనీస ఆదాయమైనా సమకూరుతోంది. లేదంటే ఇసుక మాఫియా రాత్రుల్లో నదుల్లో తవ్వకాలు జరిపి యధేచ్ఛగా ఇసుక దందా చేసేవారు.అంతే కాకుండా అందుబాటులో ఇసుక ఉన్నప్పటికీ తరలించుకునే అవకాశం లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.వినియోగదారులు ఒక్క ట్రాక్టర్ ఇసుక కొనాలంటే రూ.5వేల వరకూ చెల్లించుకునే దుస్థితి ఉండేది.ప్రస్తుతం అనుమతులతో దర్జాగా నడుస్తున్న ఇసుక వినియోగదారులకు చాలా తక్కువ ధరకు లభిస్తోంది.ఇసుక విషయంలో కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతోనే తమకు అతి తక్కువ ధరకే ఇసుక లభిస్తోందని పలువురు పేర్కొంటున్నారు.గతంలో ఇసుక మాఫియాను అరికట్టేందుకు పోలీస్,రెవెన్యూ,మైన్స్ ,ఆర్‌టిఎ తదితర శాఖల అధికారులకు తలకు మించిన భారంగా ఉండేది.అక్రమంగా ఇసుక తరలించకుండా రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు చెక్ పోస్టులను ఏర్పాటు చేసిన ధాఖలాలు ఉన్నాయి.నదుల్లోకి ట్రాక్టర్‌లు రాకపోకలు జరగకుండా అధికారులు జెసిబి యంత్రాలతో దారుల్లో గోతులు తవ్వించినప్పటికీ అక్రమార్కులు ఏదోవిధంగా తవ్వకాలు జరిపేవారు.అధికారులు కఠినంగా వ్యవహరిస్తే రాజకీయ నాయకుల అండదండలతో తప్పించుకొని ఇసుక దందా చేసేవారు. అనుమతులతో ఇసుక తరలింపుతో యాలాల మండలంలో ఇసుక పంచాయతీ కాస్త చల్లబడింది,అయితే ఇక్కడ మరో కిరికిరి ప్రారంభమైంది.పత్రాలు సరిగ్గా లేకుండా అనుమతులు ఇవ్వాలని కొంతమంది బ్రోకర్లు యాలాల తహాశీల్దార్‌పై తీవ్ర వత్తిడి తెస్తున్నారని విశ్వసనీయ సమాచారం.కొంతమంది డిడిలు చెల్లించకుండానే ఇసుక పర్మిట్లు జారీ చేయాలని తహాశీల్దార్‌ను కోరడం గమనార్హం.పర్మిట్లు ఇచ్చేందుకు నిరాకరించే సదరు అధికారిణిపై డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు కూడా చేసేందుకు బ్రోకర్లు వెనకాడడం లేదని పలువురు పేర్కొంటున్నారు.నిబంధనల ఉల్లంఘించి ఇసుక పర్మిట్లు జారీ చేయాలని నిత్యం అధికారులపై కొంతమంది వత్తిడి తెస్తున్నట్లు తెలిసింది.కలెక్టర్ ఆదేశానుసారమే యాలాల మండలంలో ఇసుక తవ్వకాలకు,తరలింపునకు అనుమతులు జరీ చేస్తున్నామని యాలాల తహాశీల్దార్ గోవిందమ్మ తెలిపారు.ఈ వ్యవహారంలో కొంతమంది బ్రోకర్లు పనిగట్టుకొని తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆమె తెలిపారు.నిబంధనలకు లోబడే పర్మిట్లు ఇస్తామన్నారు,నిజంగా ఇసుక అవసరం ఉన్న వ్యక్తులకు మాత్రమే అనుమతులు జరీ చేస్తామని తెలిపారు.తమ కార్యాలయం నుంచి అనుమతులు ఇప్పిస్తామని కొంతమంది మధ్యవర్తిత్వం వ్యవహారించి తమను బద్నాం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యవర్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహాశీల్దార్ గోవిందమ్మ సూచించారు.ఏది ఏమైనా పర్మిట్లతో కొనసాగుతున్న ఇసుక ప్రజలకు అందుబాటు ధరకు లభించడం సంతోషకరమైన విషయంగా చెప్పవచ్చు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, జులై5, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా నిలుస్తుందని, అన్ని వర్గాల ఆర్థిక భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం గోధుమకుంట గ్రామానికి చెందిన వంగేటి ఎల్లారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కార్పొరేట్ స్దాయి వైద్యం అందని పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు తాండూరి సంధ్య దశరథ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సెక్రటరీ పుట్ట రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## మంచినీళ్ల సమస్య పరిష్కరిస్తా



మారుతీనగర్ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కౌన్సిలర్ వెంకటరమణ

**కీసర, జులై5, ప్రభాతవార్త:**
మంచినీళ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని దమ్మాయిగూడ మున్సిపల్ 11వ వార్డు కౌన్సలర్ గురువెల్లి వెంటకటరమణ అన్నారు. బుధవారం 11వ వార్డులోని మారుతీనగర్ కాలనీలో సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించడం జరిగింది. ఈ సందర్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలు కాలనీలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిజిఎమ్ నాగరాజు, మేనేజర్ సతీష్, చంద్రశేఖర్, కాలనీఅధ్యక్షులు విగ్నేష్, కిషన్, సుజాత పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



పెళ్లి రోజు సందర్భంగా పదవ వార్డు కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్‌రెడ్డి సింగాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూలు బ్యాగ్గులు, ప్యాడ్లు పంపిణీ

**శంకర్‌పల్లి, జూలై 05 ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్న స్థాయికి ఎదగాలని పదవ వార్డు కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు బొడ్డు లావణ్య శ్రీనివాస్‌రెడ్డి పెళ్లి రోజు సందర్బంగా విద్యార్థులకు స్కూలు బ్యాగ్గులు, ప్యాడ్లు, స్టేషనరీ, ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న నాటి నుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, చదువు, క్రీడల్లోనూ ముందుండాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, ఒకటవ వార్డు కౌన్సిలర్ సంతోష్ రాథోడ్‌తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, గీతాంజలి, నాయకులు బొడ్డు పాపిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, మల్లేష్, సురేష్, శ్రీకాంత్, వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



విహెచ్‌పిఎస్ సమావేశంలో పాల్గొన్న ఆ సంఘం నాయకులు

**యాచారం, జూలై 5 ప్రభాతవార్త**
వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాళ్ల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వికలాంగుల భవన్‌లో జరిగిన విహెచ్‌పిఎస్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్ సలీం, జిల్లా అధికార ప్రతినిధి జంగయ్య, కామళ్ల యాదమ్మ, రేణుక, కొమ్ము రాములు తదితరులు పాల్గొన్నారు.

### కెపీఎస్ 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత



విద్యార్థులను ఆశీర్వాదిస్తున్న విజయ తీర్థానంద స్వామి

**కొత్తూర్, జూలై 5, ప్రభాతవార్త :** కొత్తకోట పీపుల్స్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విజయ తీర్థానంద స్వామి తెలిపారు. చాతుర్మాస దీక్షలో భాగంగా హైదరాబాద్‌లోని బీహెచ్ఈఎల్‌లో ఉన్న సచ్చితానంద స్వామి ఆశ్రమంలోని పంచముఖి దేవాలయానికి కెపిఎస్ కొత్తకోట షాద్‌నగర్ విద్యార్థులు 150మంది సందర్శించారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన విజయతీర్థానంద స్వామి ఆశీస్సులను విద్యార్థులు తీసుకున్నారు. ఆయన విద్యార్థులకు పెన్ను బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేపీఎస్ విద్యాసంస్థల చైర్మెన్ రాజవర్ధన్‌రెడ్డి విద్యాసంస్థలను క్రమశిక్షణతో నడుపుతున్నాడన్నారు. అందులో చదువుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపకరిస్తుందన్నారు. త్వరలోనే కేపీఎస్ పాఠశాలలను సందర్శిస్తారని విజయ తీర్థానంద స్వామి విద్యార్థులకు హామీ ఇచ్చారు.

### మద్యం మత్తులో బస్సు అద్దాలు ధ్వంసం చేసిన వ్యక్తి

**బషీరాబాద్, జూలై 05, ప్రభాతవార్త:** ఉదయం నుండి సాయంత్రం దాకా మందు సేవిస్తూ మళ్ళీ మందు తాగేందుకు డబ్బులు ఇవ్వాలని భార్యను కోరగా భార్య నిరాకరించటంతో మద్యం మత్తులో బస్సు అద్దాలను పగలగొట్టిన సంఘటన బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లో వెళితే తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు మైల్వార్ నుండి తాండూర్ వెళుతుండగా బషీరాబాద్ గ్రామం దాటుతుండగా వైన్ షాపుకు దగ్గరలో అప్పటికే మద్యం సేవించి ఉన్న ఓ వ్యక్తి రాయితో బస్సు ముందు భాగం అద్దాలను ధ్వంసం చేశాడు. అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును పక్కకు నిలిపి ఆ వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దాడికి పాల్పడిన వ్యక్తి ఆంధ్రకు చెందిన వాడిగ చెప్పుకొచ్చాడు. బషీరాబాద్‌లో కొంతకాలంగా కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపాడు.

# మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టి కృషి : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణాభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తూ అభివృద్ధిలో ముందుండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం ఆయన పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలకు శంకుస్థాపన చేశారు. 1, 2, 3, 5, 6, 14 వార్డుల్లో రూ.60 లక్షల ప్రత్యేక నిధులతో రోడ్లు, భవనాల శాఖ ద్వారా సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేయగా 1, 2 వార్డుల్లోని ఎన్ఎఫ్ సీనగర్‌లో రూ.24 లక్షల మున్సిపల్ సాధారణ నిధులు (15వ ఆర్థిక సంఘం) లతో భూగర్భడ్రైనేజీ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. 1వవార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ సీ2 బస్టాప్ వద్ద భూగర్భడ్రైనేజీ, బి2 బస్టాప్ వద్ద సీసీ రోడ్డు, 2వ వార్డులో ఎన్ఎఫ్‌సీనగర్ రైల్వేగేటు వద్ద భూగర్భడ్రైనేజీ, హనుమాన్ దేవాలయ వద్ద సీసీ రోడ్డు, 3వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ బి2 బస్టాప్ ఎదురుగా సీసీ రోడ్డు, 5వ వార్డు శివారెడ్డిగూడలో సీసీ రోడ్డు, 6వ వార్డులోని బస్‌టెర్మినల్ సమీపంలోని ఎంఎస్ బేకరీ వీధిలో సీసీ రోడ్డు, 14వ వార్డులోని బ్రూక్‌బాండ్‌కాలనీ, మున్సిపల్ కార్యాలయం పక్కన సీసీ రోడ్డు పనులకు మంత్రి మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన గావించారు. ఈసందర్భంగా మంత్రిని స్థానిక కౌన్సిలర్లు శాలువాలతో సన్మానించి సిసి రోడ్డు రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నారని పాలకవర్గాన్ని మంత్రి అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, నస్రీన్‌సుల్తానా, కడుపోల్ల మల్లేశ్, బండారి వసంత శ్రీనివాస్‌గౌడ్, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ కృపానిధి, బొక్క సురేందర్‌రెడ్డి, పల్లె అరుణ, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ సర్పంచులు కనపాల రాజేశ్, పోతబత్తిని స్టీవెన్, మెడబోయిన వెంకటేశ, కనపాల పెర్సీబాయి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, జంపాల రమేశ్, మాజీ వార్డుసభ్యులు, ఆయా వార్డుల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్ఎఫ్‌సీనగర్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

# పొన్నాల్ గ్రామ రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

**-జిల్లా కలెక్టర్‌ను రైతులతో కలిసి కోరిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామన్న వైనం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు పొన్నాల్ రైతుల భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ నిరసన తెలిపిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పొన్నాల్ గ్రామ బాధిత రైతులు, నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 5, ప్రభాతవార్త**
పొన్నాల్ గ్రామ రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి కోరారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామ రైతులతో కలిసి కలెక్టర్‌ను ఆయన కలిశారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్ ముందు పొన్నాల్ రైతులతో కలిసి భూ సమస్యలను పరిష్కరించాలని ఆంధోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు శిరోభారంగ ధరణి ఏర్పడిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేయనున్నట్లు తెలిపారు. పొన్నాల్ గ్రామ రైతుల భూములను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలని అన్నారు. దీంతో రైతుబంధు, రైతభీమా రాక ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు తెలిపారు. కుటుంబ అవసరాల కోసం భూములు అమ్ముకోవాలన్న రైతులకు ఇబ్బందికరంగ మారిందన్నారు. కలెక్టరేట్ చుట్టూ పలుసార్లు తిరిగినా భూసమస్యలు పరిష్కారం కావటం లేదని అన్నారు. దీంతో పొన్నాల్ గ్రామ రైతులను వెంట పెట్టుకుని కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించినట్లు, వెంటనే నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని కోరటం జరిగిందని హరివర్ధన్‌రెడ్డి వివరించారు. ధరణి పోర్టల్ రాకతోనే రైతులకు దరిద్రం ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఏళ్ల తరబడిగా భూములు సాగుచేస్తూ ఉన్నామని మా భూములు నిషేధి జాబితాలోకి ఎలా వెళతాయని ఆయనతో పాటు రైతులు కూడ ఆవేదన వ్యక్తం చేశారు. పొన్నాల్ గ్రామ రైతుల భూసమస్యను పరిష్కరించాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.జైపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్స్ గడ్డం రమేశ్, తుంకి బిక్షపతి, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు వై.నాగేశ్వర్‌గౌడ్, యువజన అధ్యక్షులు నవీన్‌రెడ్డి, నాయకులు నవనీత్‌రెడ్డి, బిక్షపతి, కుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# యువ సమ్మేళనంలో జనసందోహం

**-యువతలో నిండిన నూతనోత్సాహం**

**-బిజెపి, కాంగ్రెస్‌లు రెండు రాష్ట్రాన్ని బాగుపడనియ్యవ్ : ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి**

**-125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం చారిత్రాత్మకం: క్యామ మల్లేష్**

**-అభివృద్ధిలో జిల్లాలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నెంబర్ వన్ : ప్రశాంత్ రెడ్డి (బంటి)**



యువసమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జులై 5, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ యువసమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మళ్లి అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. బిజెపి, కాంగ్రెస్‌లు రెండు రాష్ట్రాన్ని బాగుపడనియ్యవని వాటిని దరిదాపుల్లోకి కూడ రానివ్వకూడదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు ఏదోవిదంగా అందతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం అంకితభావంతో పని చేయాలని అదేవిదంగా ప్రతి గడపకు జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో రూ, రెండు వందల పెన్షన్ ఇచ్చేవారిన ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చాక ఇంటికి పెద్ద కొడుకై రూ.2016 వృద్దాప్య పెన్షన్ ఇస్తున్నారని అదేవిదంగా ఇప్పడు ఇస్తున్న రూ.3016 వికలాంగుల పెన్షన్‌ను రూ.4016కు పెంచిన ఘనత కేసిఆర్‌దేనని కొనియాడారు. గతంలో నియోజకవర్గంలో ఏడు సబ్‌స్టేషన్లు ఉండేవని వాటితో తరచూ లోవోల్టేజ్ సమస్యతో రైతులు ఇబ్బందులు పడేవారని ఇప్పుడు 23 సబ్‌స్టేషన్లతో వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధికి రూ.2931 కోట్ల ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ యువనాయకులు మంత్రి కెటిఆర్ ప్రోత్సాహంతో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు వస్తున్నాయని దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కొనియాడారు. అభివృద్ధిలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం జిల్లాలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. వచ్చే మూడెండ్లల్లో నియోజవర్గంలో 30 నుండి 35వేల మందికి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు లభించనున్నాయన్నారు. ప్రగతినివేదన యాత్రతో ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గడపకు వివరించినట్లు చెప్పారు. రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేనివిదంగా రాష్ట్ర సెక్రేటరియట్ నిర్మించడం, అదేవిదంగా 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కృపేష్, డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ డిగ్రీ కాలేజీలో సీటు సాధించిన రజిని

మర్కుక్, జులై 5 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి కళాశాల బిబి నగర్ ఆర్మీ డిఫెన్స్ డిగ్రీ కళాశాలలో మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి రజిని(16) సీటు సాధించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. కఠిన తరహాలో జరిగిన శిక్షణలో సైతం ఫిజికల్ ఈవెంట్స్‌లో ప్రథమ స్థానం సాధించి బుధవారం వెలువడిన జాబితాలో సీటు కైవసం చేసుకుంది. విద్యార్థిని రజిని తండ్రి చిన్న తనంలోనే మరణించగా ఆర్థిక స్థోమత లేకపోయినా తల్లి రాణి కష్టపడి చదివించింది. పేదరికం చదువుకు అడ్డు కాదని రజిని నిరూపించింది. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, బంధువులు రజినిని అభినందించారు. గతంలో రజిని అక్క కృష్ణవేణి సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి బిడిఎస్‌లో సీటు సాధించింది.

## గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు సిఎం కెసిఆర్ వెంటే

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు సిఎం కెసిఆర్ వెంటే ఉంటారని బిఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందని ఇల్లు లేదన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కెసిఆర్ పాలనకు నిదర్శనమన్నారు. అభివృద్ధి చూడకుండా ప్రతిపక్ష పార్టీలు వికృత చేష్టలకు దిగడం సిగ్గుచేటన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలోని పేద ప్రజలకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఇంత పెద్ద అభివృద్ధి చేసిన కెసిఆర్ మళ్ళీ ఇక్కడి నుండే పోటీ చేస్తారని, అభివృద్ధి ఫలాలు పొందిన ప్రజలంతా లక్ష మెజార్టీ ఇచ్చి కెసిఆర్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మిరుదొడ్డి, జూలై 5, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు నేటి నుంచి సమ్మెకు దిగుతున్నారని సమ్మె నోటీసును ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారే తప్ప వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈనెల 5 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు సమ్మె బాటపడుతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వం

**చిన్నశంకరంపేట, జూలై 5, ప్రభాతవార్త:** ప్రజలను ప్రభుత్వం దగా చేస్తుందని, బిఆర్ఎస్‌ను ఇంటికి పంపేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకుని సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని, ఏపిలో పార్టీ అధికారంలోకి రాదని తెలిసినా రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దశాబ్ధి ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. పదవుల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీనే అని, రెండుసార్లు ప్రధాని పదవి చేపట్టడానికి అవకాశం వచ్చిన తిరస్కరించిన ఘనత కేవలం గాంధీ కుటుంబానికే చెల్లుతుందన్నారు. రూ. 4 వేల పెన్షన్ కాంగ్రెస్ పార్టీ ఇస్తుందనగానే విమర్శలు చేసి ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు లేవని ప్రశ్నించిన కేటీఆర్, హరీష్‌రావులు మీ నియోజకవర్గాలను అభివృద్ధి చేసినట్లు, వేరే నియోజకవర్గాలను ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడానికే బిఆర్ఎస్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

### పెట్రోల్ బంక్‌లో మోసం..లీటర్ పెట్రోల్ కొట్టిస్తే అరలీటర్

**గజ్వేల్ టౌన్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణ శివారులో రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న ఓ పెట్రోల్‌బంక్‌లో సంగుపల్లి గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ పల్సర్ వాహనంలో బుధవారం రూ.110 పెట్రోల్ పోయించుకోగా అనుమానం రావడంతో బండిలో పెట్రోల్ పోయలేదని బంక్ యజమానితో వాగ్వాదానికి దిగారు. దీంతో బంక్‌లో పనిచేస్తున్న సిబ్బంది వాహనం నుండి ఒక డబ్బాలోకి పెట్రోల్ తీయడంతో అందులో నుండి అర లీటర్ పెట్రోల్ మాత్రమే బయటకు రావడంతో పెట్రోల్ పోయించుకున్న యువకుడు కోపంతో బంక్ యజమానితో వాగ్వాదానికి దిగాడు. సమీపంలో ఉన్న అతని గ్రామస్తులు పెట్రోల్ బంక్ వద్దకు వచ్చి బాటిల్ తీసుకొని గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఉదయ్‌కిరణ్ తెలిపారు. పెట్రోల్ బంక్‌లో మోసంపై అధికారులు తనిఖీ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు.

### వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించనుంది

శామీర్‌పేట జులై5, ప్రభాతవార్త : హైదరాబాద్‌లో తమ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఓఎన్‌డిసి వేదికలో అభివృద్ధి చేసిన స్థానిక షాపింగ్ యాప్ పిన్‌కోడ్ ప్రకటించింది. హైదరాబాద్‌లోని వినియోగదారులు ఇప్పుడు పిన్‌కోడ్‌లో తమకు నచ్చిన స్థానిక దుకాణాలు, రెస్టారెంట్లనుండి సరుకులు ఆహార పదార్థాలను ఆర్డర్ చేయడం వీలవుతుందని పేర్కొంది.

## శివారెడ్డిగూడలో సిసి రోడ్డుకు మంత్రి శంకుస్థాపన

**-బైఠాయించి కౌన్సిలర్ నిరసన..మంత్రిపై నినాదాలు**

**-దళితవార్డుకు నిధులపై నిలదీత..పద్మారావు అరెస్ట్**



శివారెడ్డిగూడలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి ( నిధులు కోసం బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్ పద్మారావు)

**ఘట్‌కేసర్, జూలై 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ 5వ వార్డులోని శివారెడ్డిగూడలో బుధవారం సిసి రోడ్డు శంకుస్థాపన చేయడానికి మంత్రి మల్లారెడ్డితో పాటు చైర్‌పర్సన్ పావని యాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ అనురాధలు వచ్చారు. ఆర్అండ్‌బి అధికారులు వార్డుకు కేటాయించిన రూ.10 లక్షల ప్రత్యేక నిధులతో సిసి రోడ్డు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. శిలాఫలకం వేసి భూమి పూజ చేసేందుకు మొదటగా మంత్రి మల్లారెడ్డి ఇక్కడి రాగా అప్పటికే 12 వ వార్డు కౌన్సిలర్ మేకల పద్మారావు శిలాఫలకం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొమ్మిడి అనురాధలు పద్మారావుతో వాగ్వివాదం చేసి లేవాలని కోరగా పద్మారావు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు కౌన్సిలర్ పద్మారావును అదుపులోకి తీసుకొని వెళ్తుండగా పద్మారావు మంత్రికి వ్యతిరేకంగా మల్లారెడ్డి డౌన్‌డౌన్, దళితవార్డుపై వివక్ష చూపుతున్నారంటూ నినాదాలు చేస్తుండగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీసులు మంత్రి కార్యక్రమానికి ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. కౌన్సిలర్ పద్మారావు అరెస్ట్‌తో ఘట్‌కేసర్‌లో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది.

## మంత్రి సమక్షంలో మయూరి బీఆర్ఎస్‌లో చేరిక



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న ఘణాపూర్ వార్డుసభ్యురాలు మయూరి మహేందర్

**ఘట్‌కేసర్, జూలై 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామపంచాయతీ వార్డుసభ్యురాలు మందుల మయూరి మహేందర్ అధికార బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. గతంలో ఆమె టిఆర్ఎస్‌పార్టీ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరగా కొంతకాలం ఆపార్టీలో కొనసాగి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఎట్టకేలకు మయూరి తన అనుచరులతో కలిసి తిరిగి సొంత గులాబి గూటికి చేరుకున్నారు. బుధవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఆమె బీఆర్ఎస్‌పార్టీలో చేరగా గులాబి కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మండల, ఘణాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మున్నూరు కాపుల

## సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**కోహెడ, జూలై 5, ప్రభాతవార్త :** మున్నూరు కాపుల సంక్షేమానికి వెంటనే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోహెడలో సిఎం కెసిఆర్ లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది మున్నూరు కాపులు ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపులకు మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన ఏర్పాటు చేయాలన్నారు. 33 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల హాస్టల్ భవన నిర్మాణానికి ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదిక మున్నూరు కాపులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్నారు. మున్నూరుకాపుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-అర్డినేటర్ సత్తినేని శ్రీనివాస్ పటలే, దామరకొండ సతీష్ పటేల్, బండమీది రాజమౌళి, బండారి కొమురయ్య, మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ పునర్ నిర్మాణానికి విరాళం

**హుస్నాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలోగల శ్రీమహాలింగేశ్వర ఆలయ పునర్ నిర్మాణానికి బుధవారం పొత్తూర్ గ్రామానికి చెందిన సంకిటి రాణిరవీందర్‌రెడ్డి రూ, 11,116 విరాళాన్ని సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాణిరవిందర్‌రెడ్డికి సర్పంచ్ రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వరి వెద సాగుతో అధిక లాభాలు : ఎవో

**మర్కుక్, జులై 5 (ప్రభాతవార్త):** వర్షాకాలం సీజన్‌లో రైతులు వెదజల్లే పద్ధతిలో వరి సాగుచేసి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మర్కుక్‌లో వెద సాగు చేసిన రాంమోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో క్షేత్ర ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండల పరిధిలో సుమారు 220 ఎకరాలలో వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తున్నారని తెలిపారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతిలో రైతాంగానికి అనేక లాభాలు ఉన్నాయని, నారుమడి పద్ధతిలో ఎకరాకు 25 నుండి 30 కేజీల విత్తనం అవసరముంటుందన్నారు. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందని, నారుమడికి రూ.2వేలకు పైగా ఖర్చు కాగా వరి నాట్ల కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ.6వేల ఖర్చు అవుతుండగా వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేస్తే ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరం కాగా కూలీల ఖర్చు అసలే ఉండదని, ఒక వ్యక్తి రోజుకు మూడు ఎకరాల వరకు సాగు చేసే వీలు ఉంటుందని సూచించారు. మండల రైతులు వెదజల్లే పద్ధతి ద్వారా వరి సాగు చేసి అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్యవర్గం ఎన్నిక

**చిన్నశంకరంపేట, జూలై 5, ప్రభాతవార్త:** మండల రెడ్డి కార్యవర్గ సభ్యులను బుధవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణరెడ్డి, నాగేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి, సెక్రటరీలుగా తిరుపతి రెడ్డి, రాంరెడ్డి, కోశాధికారిగా సాయిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాగా రెడ్డి, లచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రైథస కన్వీనర్ లక్ష్మారెడ్డి, నందారెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

### వృద్ధిని సాధించడమే తమ లక్ష్యం

శామిర్‌పేట జూలై5, ప్రభాతవార్త : అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ తన ఇ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమంపై ఎగుమతిదారుల నుంచి మొత్తం ఎగుమతులు 2023లో 8 బిలియన్లను అధిగమించే దిశగా కొనసాగుతోందని ప్రకటించింది. అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్‌ను 2015లో ప్రారంభించినప్పటి నుంచి దేశవ్యాప్తంగా అన్ని పరిమాణాల వ్యాపారాల మధ్య ప్రత్యేకంగా అలవర్చుకున్న ఎగుమతిదారుల సంఖ్య 1.25 లక్షల 125వేలకు వృద్ధి చెందింది. ఈ ఎగుమతిదారులు అమెజాన్‌కు 18 అంతర్జాతీయ మార్కెట్ ప్లేస్‌ల ద్వారా లక్షలాది మంది వినియోగదారులకు మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను అందిస్తుంది.

### ఆర్థిక సహాయం అందజేత

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన కమ్మరి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట కొల్గూరు మాజీ సర్పంచ్ తంగెలపల్లి ప్రభాకర్, మండల నాయకులు బూర్గుపల్లి కృష్ణారెడ్డి, దేవేందర్‌చౌదరి, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి జూలై5,ప్రభాతవార్త :** సిఎం సహాయినిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన సయ్యద్ హాబీబ్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి సిఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మూజీబుర్ రహేమాన్,మాన్నాన్,దస్తగిరి,రాజు గుప్తా,బుచ్చయ్య,శ్రీశైలం యాదవ్,వెంకటయ్య,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్‌లో గోరింటాకు సంబురాల



గోరింటాకు సంబురాలు చేసుకుంటున్న మహిళలు

**షాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ఆరోగ్యంతో పాటు అందంగా ఉండేవిధంగా ఎంతో గొప్ప ఔషదాకారిణిగా ఉపయోగపడే గోరింటాకు ఆషాడమాసంలో అనుకూల మాసం, ఆషాడమాసాన్ని పురస్కరించుకుని బుధవారం షాబాద్ మండల కేంద్రంలో మహిళలు సంబురాలు జరుపుకున్నారు. ప్రత్యేకరంగవల్లుతో, ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గోరింటాకు పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో సహజసిద్ధమైన గోరింటాకును పెట్టుకోవడం మహిళలకు ఆసక్తితో పాటు ఎంతో శుభప్రదమన్నారు. ఈకార్యక్రమంలో లక్ష్మమ్మ,భారతమ్మ, మంజుల, ప్రశాంతి, రాధిక, మాధురి, హరిణి, హర్షిత తదితరులు ఉన్నారు.

## ఉచితంగా కందుల పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, జులై 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రైతులకు ఉచితంగ కందులను గురువారం నుంచి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్ బుదవారం ఒక ప్రకటలో పెర్కొన్నారు. ఎన్ఎఫ్ఎస్ఎం పథకం ద్వార కందులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కందులు కావాల్సిన రైతులు పట్టదారు పాసు పుస్తక ము, ఆధార్‌కార్డు జిరాక్సులతో మండలంలోని రైతు వేదిల వద్దకు వెల్లి కందులు తీసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం పోయింది

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



లచ్చంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, జులై 05,(ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం పూర్తిగ పోయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో బీజెపి, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దేశంలో బీజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీల వల్లన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెండు పార్టీలు కుమ్మకై ప్రజల నడ్డి విడుస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి తమ స్వలాభాల కోసం కొట్లాడుతున్నారని పెర్కొన్నారు. తమ పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఆయన పెర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వద్దె వెంకట్‌రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, ధామెదర్, నర్సింహులు, యాదగిరి, హన్వర్, ఇస్మాయిల్, శ్రీనివాస్, జంగయ్య, వెంకటయ్య, రాములు, మల్లయ్య, జైపాల్, శ్రీశైలం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే ధ్యేయం

**ఆమనగల్లు, జూలై04, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ వేదికగా చేసుకుని రాజకీయాలలో వచ్చామని, పేదలకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకే పార్టీ తరుపున కృషి చేస్తామని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పాతకోట రాజు తండ్రి పాతకోట రాములు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసాడు. విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఫోన్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే తను సమకూర్చిన రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అండేకర్ రాజశేఖర్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సుధీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పేదల పార్టీగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశ రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పార్టీలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో శ్రీధర్, జంతుక అశోక్, ఎంగలి ప్రసాద్, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్‌గౌడ్, తిరుపతి, యాదయ్య, శివ తదితరులు ఉన్నారు.



సహాయం అందజేస్తున్న అండేకర్ రాజశేఖర్

# రషీద్‌గూడ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**శంషాబాద్ జూలై5,ప్రభాతవార్త :** రషీద్ గూడ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.గ్రామంలో కోటి 20లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్‌లతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.పోశెట్టిగూడ గ్రామంలో 8లక్షల రూపాయలతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రషీద్ గూడలో నిర్మించే సిసి రోడ్డు పనులు నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కోళ్ల పడకల్ శంషాబాద్ రోడ్డును 87 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...రషీద్ గూడ, పోశెట్టి గూడ గ్రామాలు చిన్నవి అయినప్పటికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ రెండు గ్రామాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,స్థానిక సర్పంచ్ రాణి,ఉప సర్పంచ్ నవారు, ముత్యంరెడ్డి,డిసిసిబి



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్,తదితరులు

డైరెక్టర్ బి.సతీష్,హమీదుల్లా గనర్ సర్పంచ్ సతీష్ యాదవ్ ,కవ్వగూడ సర్పంచ్ రమేష్ యాదవ్,దేవరంపల్లి బుచ్చిరెడ్డి,మోహన్ రావు,దేవులపల్లి శ్రీనివాస్, మల్లారెడ్డి,ప్రభాకర్,షరీఫా బేగం,దన్వాల్ రెడ్డి,సుధాకర్ గౌడ్,లక్ష్మారెడ్డి, బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు అభినందనల వెల్లువ



ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను కలిసి అభినందనలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) జూలై 5, ప్రభాతవార్త** బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్‌గా బిజెపి నాయకులు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియమితులు కావటంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బుద్ది శ్రీనివాస్ ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. బుధవారం ఉదయం మేడ్చల్ జిల్లా (శామీర్‌పేట సమీపంలోని) పరిధిలోని ఈటల రాజేందర్ నివాసంలో బిజెపి నాయకులతో సందడి నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు ఈటల నివాసానికి చేరుకుని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. బిజెపి నాయకులు ఉత్సాహంతో పెద్ద ఎత్తున విచ్చేయటంతో ఈటల నివాస ప్రాంతం అంత కూడ బిజెపి నాయకులతో కళకళ కనిపించింది. బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియామకం కావటంతో మర్యాదపూర్వకంగ బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్ కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి బిజెపి శ్రేణులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు చేరుకుని ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో సదాశివపేట్‌కు చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన వారు బిజెపిలో చేరారు. ఇక ఈటల రాజేందర్‌కు కీలక పదవి దక్కటంతో బిజెపి నాయకుల్లో ఉత్సాహం నెలకొంది.

# నఖిలీ పత్రాల ముఠా అరెస్టు

-మూడు కంప్యూటర్లు,ఒక లాప్‌టాప్,
ఆరు సెల్‌ఫోన్లు,నగదు,సర్టిఫికెట్లు స్వాధీనం
-నిందితులు ఇబ్రహీంపట్నం ఆర్టీఓ కార్యాలయంలో
ఆర్టిఎ ఎజెంట్లుగా పని చేస్తున్నట్లు గుర్తింపు
-నిందితులపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



స్వాధీనం చేసుకున్న నఖిలీ సర్టిఫికేట్లతో నిందితులు

**ఇబ్రహీంపట్నం, జులై 5, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఆర్టీఓ కార్యాయంలో ప్రైవేటు ఆర్టిఎ ఎజెంట్లుగా పనిచేస్తున్న ఆరుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి నఖిలీ ఇన్సూరెన్స్,బ్యాంకుల ఎన్ఓసిలు, గ్యాస్ బిల్లులు,ఆధార్ కార్డులు,వాహనాల ఫిటనెస్ సర్టిఫికేట్లు తయారు చేసి అక్రమ ఆదాయానికి పాల్పడుతూ గుర్తించి వారిని ఎల్‌బినాగర్ ఎస్ఓటి,ఆదిభట్ల పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి అరెస్టు చేశారు.నగరంలోని హస్తినాపూర్,సాయినగర్‌కు చెందిన సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,బ్రాహ్మణపల్లికి చెందిన కొంగల్ల ఆనంద్,చాపల యాదగిరి,మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన ఆదుషెట్టి వేణు,ఇబ్రహీంపట్నంకు చెందిన పుట్టబత్తిని శ్రీధర్,కమ్మగూడ నవభారత్ కాలనీకి చెందిన అనుపాటి శ్రీశైలంలుగా గుర్తించి వారిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు.వాహనదారులు ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించకుండ ఆర్టీఎ అధికారుల నుండే కావలసిన పత్రాలను తీసుకోవాలని పోలీసులు సూచించారు.నిందితుల నుండి మూడు కంప్యూటర్లు,ఒక లాప్‌టాప్,ఆరు సెల్‌ఫోన్లు,రూ.పద్దెనిమిది వేల నగదు,31 నఖిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికేట్లు,4 వాహన ఫటనెస్ సన్టిఫికేట్లు,9 బ్యాంక్ ఎన్ఓసిలు,గ్యాస్ బిల్లులు,రెండు పెన్ డ్రైవ్‌లు,ఎనిమిది పోలీస్ మిస్సింగ్ లాస్ట్ సర్టిఫికేట్లను స్వాదినం చేసుకున్నారు.రాచకోండ కమీషనర్ ఎపిఎస్ డిఎస్ చౌహాన్,మహేశ్వరం డిసిపి శ్రీనివాస్,ఎల్‌బినగర్-మహేశ్వరం ఎస్ఓటి డిసిపి మురళిధర్,ఎస్ఓటి ఎసిపి వెంకన్న, ఇబ్రహీంపట్నం ఎసిపి ఉమామహేశ్వర రావు,ఆదిభట్ల సిఐ రవికుమార్,ఆదిభట్ల ఎస్ఐ ప్రతాప్,ఎల్‌బినగర్ ఎస్ఓటి,ఆదిభట్ల పోలీసుల పర్యావేక్షణలో ఈ దాడులు నిర్వహించారు.

# ఉద్దెమర్రిలో రైతుసంఘం సమావేశం

-రైతు సంఘానికి టిల్లర్ మిషన్ పంపిణీ
-మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

**శామీర్‌పేట, జూలై 5, ప్రభాతవార్త** ఉద్దెమర్రి గ్రామంలో రైతు పరస్పర సహకర సంఘం సమావేశం బుధవారం జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని సుమారు 4లక్షల రూపాయల విలువ చేసే రైతుల కోసం గిఫ్టాస్మైల్ స్ఫూర్తితో ఆయన వంతు సహాయంగ టిల్లర్ మిషన్‌ను అందజేశారు. టిల్లర్ మిషన్ నిర్వాహణకు సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ పాల్గొన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి రైతులకు చేయూతగా ఉంటున్నారని, రైతుల సంక్షేమానికి దోహద పడుతున్నారని మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వారి సహకారంతో రైతులకు తాను అందుబాటులో ఉంటానని మర్రి రాజశేఖర్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, శామీర్‌పేట



ఉద్దెమర్రిలో జరిగిన రైతుసంఘం సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి,పాల్గొన్న ఎంపిపి వి.హారికమురళీగౌడ్, శామీర్‌పేట జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,సర్పంచు,ఎంపిటిసి, రైతులు, తదితరులు

మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, సర్పంచులు వై.అనురాధరవీందర్‌రెడ్డి, జామ్ రవి, ఎంపిటిసిలు సుగుణసర్వన్, పి.నాగరాజు, మండల కోఆప్షన్ సభ్యులు గౌస్‌పాషా, రిటైర్డ్ వ్యవసాయ శాస్త్రవేత్త నారాయణస్వామి, శామీర్‌పేట సొసైటీ మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యులు ఎన్.విష్ణుగౌడ్, మండల వ్యవసాయ అధికారిణి కృష్ణవేణి, మాజీ సర్పంచు పి.బాలనర్సింహ్మా, రైతుసంఘం నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

-ఆదిభట్ల సిఐ రవికుమార్



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ నవికుమార్

**ఇబ్రహీంపట్నం, జులై 5, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు,యువత అవగాహన కలిగి ఉండి,తగు జాగ్రతలు తీసుకోవాలని ఆదిభట్ల సిఐ రవికుమార్ అన్నారు.బుదవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్ గాయత్రి కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహ కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి సమాజంలో సోషల్ మీడియా ఉపయోగం చాలా పెరిగిందని,దాంట్లో వచ్చె అనవసమైన మిసెజ్‌లు,అప్లికేషన్‌ల్లను డౌన్‌లోట్ చేసుకోవద్దని సూచించారు.అపరిచితులతో బ్యాంకు ఖాతా నెంబర్,ఓటిపిలను,ఫోటలోలను షేర్ చేయావద్దని సూచించారు.కెవైసి అప్‌డేట్ చేయయమని,లేదా ఓటిపి చెప్పమని బ్యాంకులు ఫోన్ చేయవని వారికి ఎలాంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వకుడదని చెప్పారు. విద్యార్థులకు సైబర్ క్రైంకు సంబంధించిన వీడియోలను చేపించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్,ఏఎస్ఐ క్షనివాస్,హెడ్ కానిస్టేబుల్ రాజు,మహిళా పోలీస్ శారద,కానిస్టేబుల్స్ సురేష్,వెంకటేష్ కళాశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బిఎంఆర్ ఆర్థిక సహాయం

**దోమ.జులై 5 ప్రభాతవార్త :** మడల పరిదిలోని రాకొండ గ్రామములో మజ్జిగ బుగ్గమ్మ అనారోగ్యంతో బుదవారం నాడు తెల్లవారు జామున మృతి చెందారు.ఈ విషయము రాకొండ గ్రామస్తులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి సమాచారం అందించారు.ఈ విషయంపై తాను అందుబాటులో లేనందున తన అనుచరులను పంపించి, కుటుంబ సభ్యులను పరమార్శించి మనోధైర్యాన్ని అందించారు.తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం మృతురాలి కొడుకులు,కిష్టయ్య,బందెయ్యలకు 5000 వేలు సహాయం అందించారు.ఈ కార్యక్రమములో కావలిరాంచంద్రయ్య, బధ్రి,మజ్జిగ మహిపాల్,పిల్లివెంకటయ్య,మజ్జిగరాజు,చాపలరాములు,మజ్జిగవెంకటయ్య,కొత్తబసయ్య,కావలిశ్రీనివాస్,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఛలో ఇందిరాపార్కు..సిపిఐ ధర్నా

- జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్
-జిల్లా నుంచి సిపిఐ నాయకులు,కార్యకర్తలు,పేదలు పాల్గొనాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 5, ప్రభాతవార్త** పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నగరంలోని ఇందిరాపార్కు వద్ద గురువారం ధర్నా జరుగుతుందని, మేడ్చల్ జిల్లా నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు,పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగరంలోని ఇందిరాపార్కు వద్ద గురువారం ఉదయం 10.30గంటలకు ధర్నా జరుగుతుందని జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పలు సార్లు జిల్లాలోని మండలాల తహసీల్దార్లకు, జిల్లా కలెక్టర్‌కు పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధరఖాస్తులు అందజేసి కోరటం జరిగినా తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా నుంచి సుమారు 6వేల మంది వరకు పేదలు ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ జిల్లాలకు సంబంధించి నగరంలోని ఇందిరాపార్కు వద్ద ధర్నా జరుగుతుందని అందరు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ కోరారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**యాచారం, జూలై 5 ప్రభాతవార్త** యాచారం మండల కేంద్రంలో పోలీసులు బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దని, ఆగంతకులకు ఓటిపిలు చెప్పకూడదని వివరించారు. ప్రజలకు సైబర్ నేరాల గురించి వివరంగా తెలియజేశారు. బ్యాంకు నుండి మీకు తెలియకుండా డబ్బులు చోరీ జరిగినచో సైబర్ క్రైమ్ నెంబర్ 1930కు ఫిర్యాధు చేయాలని తెలిపారు.

## గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి



రిలే నిరహర దీక్ష చేస్తున్న నాయకులు,గ్రామస్థులు

**తలకొండపల్లి జూలై5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి మండల కేంద్రంగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారంతో మూడు రోజులకు చేరుకుంది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....రాష్ట్రం ప్రభుత్వం వెంటనే గట్టుఇప్పలపల్లిని మండలంగా ప్రకటించాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మండలం ఏర్పాటు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య,దుబ్బ చెన్నయ్య ,అశోక్ గౌడ్,కోల రమేష్ పవన్ వాల్మీకి ,వార్డుమెంబర్ దేశముని రాములు, కొమ్ము చెన్నయ్య,ఊరుకొండ రామచంద్ర,ఎట్టి రాజు,జున్నుకుంట్ల ముత్యాల్ అంజయ్య,వెంకటయ్య,లచ్చినారి జంగయ్య,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి జూలై5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ప్రసన్న తండ్రి శ్రీనివాస్ రెడ్డి చనిపోవడంతో ఉన్నత చదువుల కోసం ఇబ్బంది పడుతుంది దీంతో ఎంపిటిసి జోగు రమేష్ ద్వారా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను కలిసి తన సమస్యలను వివరించింది.వెంటనే స్పందించిన జడ్పిటిసి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మాయి చదవుకు 15వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు రమేష్,బోదనంపల్లి గ్రామ ఉప సర్పంచ్ నీల పాండు,అమ్మాయి తాత గోవిందా రెడ్డి,నాయకులు కేతావత్,సాయి ,కొత్త భాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



గాలిగూడ గ్రామంలో కాలనీలను పరిశీలిస్తున్న బీజెపి మండల అధ్యక్షుడు కుర్మయ్య

**జిల్లెడు చౌదరిగూడ, జులై 05,(ప్రభాతవార్త):** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. బస్తిబాట కార్యక్రమంలో భాగంగా బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఆయా కాలనీలలో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల సాధన కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, కేశవులు, చిన్నయ్య,శ్రీను, కిరన్, గణెష్, నర్సింహులు, అంజి పాల్గొన్నారు.

## ప్రభుత్వాల వైఫల్యంతోనే కూరగాయల అధిక ధరలు

**ఆమనగల్లు, జూలై05, ప్రభాతవార్త:** నిత్యవసర ధరలు, కూరగాయల ధరల పెంపును అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీకృష్ణానాయక్ విమర్శించారు. అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న సరుకుల ధరలతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆమె ఆరోపించారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఇంధన ధరలు పెరిగిపోతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. అడ్డగోలుగా ఇంధన ధరలను పెంచి పేదధనాన్ని కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. అలాగే రాష్ట్రంలో కూరగాయల ధరలు ఆకాశానికి అంటుతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రక్క రాష్ట్రాలలో తక్కువ ధరలకు కూరగాయలు తీసుకువచ్చి దళారులు తెలంగాణ రాష్ట్రంలో అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో టమాట ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు ఏమరుపాటుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు ఇప్పటికైన ఆలోచించి పెరిగిపోతున్న ధరలను అరికట్టాలని లక్ష్మి కృష్ణానాయక్ డిమాండ్ చేశారు.

## పరిశుభ్రతకు ప్రాధాన్యత



15వవార్డు శివాలయం కాలనీలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

**ఆమనగల్లు, జూలై05, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. శుభ్రతకు మొదటి ప్రాధాన్యతనిస్తామని, ప్రజలు సహకరించి మున్సిపాలిటీ సేవలను సద్వినియోగం చేసుకుని పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం ఆమనగల్లు 15వవార్డులో మున్సిపాలిటీ కార్మికులతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈమధ్య కురిసిన వర్షాలకు రహదారులపై ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ప్రజాసమస్యలు తలెత్తకుండా నిరంతరం కృషి చేస్తున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. మున్సిపాలిటీలోని పలు వార్డులలో అవసరమైన సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వలు నిర్మించనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని ఎంపిపికి వినతి

**యాచారం, జూలై 5 ప్రభాతవార్త :** యాచారం మండల పరిషత్ అధ్యక్షురాలు కొప్పు సుకన్య భాషాను మండల పరిధిలోని కొత్తపల్లి ఉపసర్పంచ్ కావాలి జగన్, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో డ్రైనేజి నిర్మాణ పనుల కోసం ఎంపిపి నిధుల నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఎంపిపి సుకన్య భాషా సానుకూలంగా స్పందించారు. ఆగస్టు నెలలో డ్రైనేజి పనుల కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.



ఎంపిపి కొప్పు సుకన్య భాషకు వినతిపత్రం అందజేస్తున్న ఉపసర్పంచ్ కావాలి జగన్, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్

## బిఆర్ఎస్‌లో చేరిన అల్లికోల్ తండా సర్పంచ్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న సర్పంచ్ కేతావత్ రేణుక రాజు నాయక్

**శంషాబాద్ జూలై5,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలంలోని అల్లికోల్ తండా సర్పంచ్ కేతావత్ రేణుక రాజు నాయక్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ చేరారు.గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిక రేణుక రాజు నాయక్ బిజెపి పార్టీలో చేరారు.సర్పంచ్ తన అనుచరులతో కలిసి బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి ,జూకల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీ గిరజనుల సంక్షేమం కోసం గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించడం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని వీటికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు పార్టీ పథకాలకు ఆకర్షితులై గిరిజనులు పార్టీలో చేరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.గిరిజనులు దళితుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్,డిసిసిబి డైరెక్టర్ బి.సతీష్,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు నందిగామ రాజశేఖర్,సింగిల్ విండో డైరెక్టర్ హీరే కార్ శివాజీ,పాల్గొన్నారు.

### రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టే : ప్రసాద్ కుమార్

**మర్పల్లి జులై 05ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని మాజి మంత్రి జి ప్రసాద్ కుమార్ అన్నారు.బుదవారం నాడు మర్పల్లి మండలంలోని సిరిపూరం గ్రామాంలో బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి సుమారు 40 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్బంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల పంటల రూణలు మాఫి చెస్తాం అని 500 లకే గ్యాస్,18 సంవత్సరాలు నిండిన విధ్యర్ధులకు ఎలాకాట్రానిక్ స్కుటర్స్ పంపిణి చెస్తాం అని 4000ల పేన్షన్ ఇస్తాం అని ప్రతి కార్యకర్త గ్రామాస్థాయి నుండి పార్టీ బలోపెతానికి కృషి చెయాలని కోరారు.ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు రవిందర్ సినియర్ నాయకులు శంకరయ్యగౌడ్,వికారాబాద్ ఇంచార్జి శ్యామల రఘుపతిరెడ్డి నాయకలు తులసిదాస్ మర్రి రాచిరెడ్డి పాల్గోన్నారు.

### ధారుర్ సిఐగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

**ధారుర్ జూలై5,ప్రభాతవార్త :**
ధారుర్ సిఐగా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఇటీవల ఇక్కడ పనిచేసిన సిఐ అయ్యప్ప డిఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు.వికారాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చిన రామకృష్ణ ఛార్జ్ తీసుకున్నారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసి మేడ్చల్ నూతన సీఐ



మంత్రి మల్లారెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసిన మేడ్చల్ నూతన సీఐ నర్సింహా సంజయ్‌రెడ్డి

**మేడ్చల్, జులై 5. ప్రభాతవార్త :**
మేడ్చల్ సీఐగా బాధ్యతలు తీసుకున్న నర్సింహా సంజయ్‌రెడ్డి బుధవారం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సీఐకి మంత్రి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, బిఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్, పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నర్సింహారెడ్డి, దేవేందర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, రామస్వామి, నవీన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీఐని కలిసిన నేతలు**
మేడ్చల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహా సంజయ్‌రెడ్డిని పలువురు నేతలు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు భాగ్యరెడ్డి, పరుషరాం, రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు వెల్లువ



తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మున్సిపల్ బిజెపి నాయకులు

**మేడ్చల్, జులై 5. ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను మేడ్చల్ మున్సిపల్ బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటలనడు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, నాయకులు ఈశ్వర్, వెంకటేష్ చారీ, రాఘవరెడ్డి, కేశవరెడ్డి, రవికుమార్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**దౌల్తాబాద్, జులై 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండెపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశానుసారం ఆయన వ్యక్తిగత సహాయకులు గ్రామానికి చెందిన సాయప్పకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.1లక్ష 50 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిరెడ్డి, మహిపాల్, అంజి తదితరులు పాల్గొన్నారు.



గుండెపల్లిలో బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న నాయకులు

# అమ్మో వర్షం ...వణికిపోతున్న ఇందూరు గ్రామస్థులు

## -ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి చెరువులా తలపిస్తున్న వైనం -పట్టించుకోని పాలకులు, సంబంధిత అధికారులు



ఇందూరులో చెరువుల తలపిస్తున్న కాలనీ



వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని ఆరబోసిన దృశ్యం

**పెద్దేముల్, జులై 5, ప్రభాతవార్త:**
దినదిన గండమాయే బ్రతుకే సుడి గుండమాయే అన్న చందంగా ఇందూరు గ్రామస్థుల పరిస్థితి తయారైంది. వర్షం పడిందంటే చాలు ఆ కాలనీలోని ఇళ్ళన్ని గుండాల మాదిరిగా తలపిస్తున్నాయి. ఆ కాలనీ అంతా చెరువుల తలపిస్తు భయానక వాతవరణం నెలకొంటుంది. మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షం కురియడంతో గాఢ నిద్రలో ఉన్న కాలని వాసులు ఉలిక్కి పడి లేచి చూడగా వర్షపు నీరు ఇళ్ళలోకి చేరి ధాన్యం, ఎరువులు,వస్తు సామాగ్రి తడిసిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరి నానా ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గత సంవత్సరం కూడా వర్షానికి గ్రామం చెరువులా తలపించిన అధికారులు, పాలకులు సరియైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్దేముల్ మండలం ఇందూరు ఎస్‌సి కాలనీలోని ఇళ్ళలోకి నీరు చేరడంతో వంట సామాగ్రి, ఇతర సామాగ్రి, యూరియ, డిఏపి, పప్పు ధాన్యాలు తడిసి ముద్దయ్యాయి. గ్రామంలోని ఎస్‌సి కాలనీకి ఆనుకొని ఉన్న పీతిరి వాడుక మరమ్మత్తులు చేపట్టకపోవడంతో వర్షపు నీరంతా ఇళ్ళలోకి చేరి అవస్థలు పడుతున్నామని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇందూరు గ్రామ శివారుకు సమీపంలో అటవీప్రాంతం ఉండటంతో కొద్ది పాటి వర్షము పడిన ఇళ్లలోకి నీరు చేరుతోందని వాపోతున్నారు. భారీ వర్షం పడిందంటే చాలు వర్షపు నీరు గ్రామ నడిమధ్యలో నుంచి ప్రవహించి గ్రామం చెరువును తలపిస్తోందని అంటున్నారు. తాండూరు- జహీరాబాద్ ప్రధాన రోడ్డున గల వంతెన నిర్మాణపు పనులు సక్రమకంగా చేయకపోవడంతో నీరంతా ఇళ్ళ మధ్యలోనే ఉండిపోతోందని, ఫలితంగా తీవ్ర ఇబ్బందులు ఎరుద్కొంటున్నామని అంటున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు, పాలకులు పట్టించుకొని పీతిరి వాడుక, ప్రధానరోడ్డుపై గల వంతెన మరమ్మత్తు పనులు పూర్తిచేసి ఇళ్ళలోకి నీరు రాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అట్టహాసంగా కొనసాగుతున్న అతిరుద్ర మహాయాగం



ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించిన శ్రీశ్రీశ్రీ విద్యా గణేశానంద భారతి స్వామి



అతిరుద్ర యాగంలో భాగంగా ప్రవచనాలను వినిపించేందుకు వచ్చిన గరికపాటి నర్సింహారావు.

**తాండూరు, జులై 5, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజశ్యామల, శతచండీ, సౌరలక్ష్మి, సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. లోక కళ్యాణార్థం ఎమ్మెల్యే చేపట్టిన యాగం మూడోరోజు వైభవంగా కొనసాగింది. బుధవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి మంగళ వాయిద్య ఘోషతో వేదస్వస్తి రామాయణ పారాయణ, ఘనపాత్య గణపతి పూజ, స్థాపిత దేవత అర్చన, సామూహిక రుద్ర హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యాగంతో పట్టణ ప్రముఖులు, నియోజకవర్గంలోని వివిద మండలాలు, గ్రామాల నేతలు, దంపతులు భక్తిశ్రద్దలతో యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజశ్యామల, శతచండీ, సౌరలక్ష్మి, సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగంలో మూడో రోజు ముఖ్య అథితిగా శంషాబాద్ శ్రీలక్ష్మి గణపతి పీఠం శ్రీశ్రీశ్రీ విద్యా గణేశానంద భారతి స్వామి పాల్గొని ఎమ్మెల్యే దంపతులను, కుటుంబసభ్యులను, యాగంలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదించారు. అదేవిదంగా ప్రముఖ తెలుగు రచయిత, అవధాని, పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు యాగంలో పాల్గొని ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. అతిరుద్ర యాగంలో భాగంగా తన ప్రవచనాలను వినిపించారు.

## బ్రహ్మ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-బ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయతీర్ధాచారీ**

**కొడంగల్,జూలై 5ప్రభాతవార్త**
బ్రహ్మణుల హక్కులు,ఆత్మ గౌరవం కోసం పోరాటానికై ఈనెల 9న హైద్రాబాద్‌లో చేపట్టినున్న బ్రహ్మ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాద ్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ, కిట్టుస్వామి, లక్ష్మీనారాయణజ్యోషి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రచారీలు కోరారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని శ్రీమహలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మణ సంఘం సభ్యుల సమక్షంలో బ్రహ్మ గర్జన బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బ్రహ్మ గర్జన భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఇందులో 10వేల మంది మహిళలతో శ్రీలలితా విష్ణు సహస్రనామయ పారాయణము,వేద ఘోష,పీఠాధిపతుల అనుగ్రహ భాషణం,సాంస్రతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను జిల్లా పరిధిలోని నలుమూలల నుంచి బ్రహ్మణులు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అక్కి శ్రీనివాసామూర్తి,వాజిరాజ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మ గర్జన బహిరంగ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘం రాష్ట్ర నాయకులు

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు

**-మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్**



పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న యంఈఓ

**పెద్దేముల్, జులై 5, ప్రభాతవార్త:**
సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తప్పవని మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్ హెచ్చరించారు. బుధవారం పెద్దేముల్ మండలం మన్‌సాన్ పల్లి, మంబాపూర్, రుక్మాపూర్, మదనంతాపూర్ తదితర పాఠశాలలను ఆకస్మికంగా తణిఖీ చేసారు.ఉదయం వేళలో ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి వస్తున్నారా. సమయపాలన పాటిస్తున్నారా తదితర వాటిని ఆరా తీశారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో మద్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మదనంతాపూర్ పాఠశాల శిథిలావస్థకు చేరి ప్రస్తుతం పాఠశాలను కమ్యునిటి సెంటర్‌లో కొనసాగించడంతో ఈ విషయాన్ని డీఈఓ దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఆయా పాఠశాలల ఉపాద్యాయులు నియమ నిబంధనలు పాటించాలని, హాజరు విషయంలో నియమ నిబంధనలకు విరుద్దంగా ఎవరైన ప్రవర్తించిన వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చేవెళ్ల బిఆర్ఎస్ టిక్కెట్ ఎవరికిచ్చినా గెలిపించుకుంటాం

**శంకర్‌పల్లి, జూలై 05 ప్రభాతవార్త:** చేవెళ్ల శాసనసభ నియోజకవర్గానికి బిఆర్ఎస్ టిక్కెట్ ఎవరికి కేటాయించినా వారిని గెలిపించుకుంటామని ఇరుకుంట తాండ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. పల్లె పల్లెకు రత్నం కార్యక్రమంలో తాను బిఆర్ఎస్ కండువా కప్పుకుని గ్రామంలో పర్యటించానని ఆయన వ్యక్తిగతంగా కాదని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్యకు టిక్కెట్ ఇస్తే ఆయనను మూడవసారి గెలిపించుకుంటామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే ముందంజలో ఉందని పేర్కొన్నారు.

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,జూలై 5ప్రభాతవార్త :**
కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.బుధవారం కుటుంబ సమేతంగా తిరుమలకు తరలి వెళ్ళిన ఎమ్మెల్యే ఉదయం వేళల్లో శ్రీవారిని దర్శించుకున్నారు.ఈ సందర్బంగా శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని కొడంగల్ నియోజకవర్గ ప్రజలు నిత్యం సుఖ సంతోషాలతో పాడి పంటలతో సంతోషంగా జీవించాలని ప్రత్యేక ప్రార్దనలు చేశారు.

### ప్రొద్దుటూరులో అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాలు



మండలంలోని ప్రొద్దుటూరులో కొనసాగుతున్న అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాలు

**శంకర్‌పల్లి, జూలై 05 ప్రభాతవార్త:**
రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరులో ప్రొద్దుటూరులో అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం గార్హపత్యా చిత్యవధానం, ప్రాయణీయ ఇష్టి, వేది కరణం సోమక్రమం, ఆదిత్యేష్టి ప్రాతః ప్రవర్గ్యం, ఉపసత్తులు, సుబ్రహ్మణ్య ఆహ్వానం, ప్రధమ చితి ఉపధానం, సాయంప్రవర్గ్యం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధామ ఆధ్వర్యంలో ప్రకృతి మాతా ఫౌండేషన్ ప్రాంగణంలో 13వ తేదీ వరకు ఈ యాగం కొనసాగుతుంది. శ్రీయామవరం దీక్షిత అనంతకృష్ణ వాజపేయయాజి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రగతి గ్రూప్ చైర్మన్ డా.జిబికె రావు, ఎండి అజయ్‌చంద్ర, డైరక్టర్ రామకృష్ణ, ప్రొద్దుటూరు సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, బయోడైవర్సిటీ డా.తుల సిరామ్, అజయ్ మిశ్రా ఐఏఎస్, డా.రామా, డా.హరి, శ్యామలాదేవి, డా.రవీందర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారం



మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్లో మొక్కలు నాటిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

**మొయినాబాద్, జులై 5 ప్రభాతవార్త:**
మానవ మనుగడ సాగాలంటే అందుకు చెట్లే ప్రాణాధారమని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ అన్నారు. చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్లో బుధవారం ఆయన సహచర ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, అంతేకాకుండా వాటిని సంరక్షించే భాధ్యత తీసుకోవాలని అన్నారు. సర్వమానవాళి తమ మనుగడ సక్రమంగా సాగించాలంటే మొక్కలు, మంచి పర్యావరణం చాలా అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ జరగాలంటే మొక్కలు విరివిగా నాటాలని, అవి పెద్ద పెద్ద వృక్షాలుగా ఎదగాలని అన్నారు. అప్పుడే ఆశించిన పర్యావరణ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. సమాజంలో సమూల మార్పులు తీసుకురావాలంటే అది యువతతోనే సాధ్యపడుతుందని అన్నారు. యువతీ యువకులు సామాజిక స్పృహతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, గణేష్, శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన మండలానికి చెందిన పోలీస్ అభ్యర్థులు





ఎంపి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందించిన పోలీస్ అభ్యర్థులు

**బొంరాస్‌పేట్,జూలై5,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎంపి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బొంరాస్‌పేట్ మండలానికి చెందిన పోలీస్ అభ్యర్థులు కలిసి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ఎస్‌పి పోస్టులన్ని పాతపద్దతిలోనే నియమించాలన్నారు.ప్రభుత్వం పోలీస్ నియమాకల కోసం జీఓ 46లో ఉన్న రేషియో వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఈ పద్దతి ప్రకారం ఏ రాష్ట్రంలో కూడా నియమించడం లేదన్నారు.ఉన్న పోస్టులలో సగం పోస్టులు హైదరాబాద్‌లో వేయడం వలన మిగతా 29 జిల్లాలకు చెందిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతందని తెలిపారు.జీఓ 46ను రద్దు చేయకపోతే చాలామంది అభ్యర్థులు ఉద్యోగాలను కోల్పోవలసి వస్తుందన్నారు.అందుచేతప్రభుత్వం విడుదల చేసిన జీఓను వెంటనే రద్దుచేయాలన్నారు.ఈకార్యక్రమంలో అనిల్‌గౌడ్,సురేష్,ఆనంద్, షబోదీన్,శ్రీను, నరేష్,అనిల్‌కుమార్ యాదవ్,హైమద్ తదితరులు పాల్గోన్నారు.

## దౌల్తాబాద్ మండలానికి వచ్చిన రాగి విత్తనాలు



రైతులకు రాగి విత్తనాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారి లావణ్య తదితరులు

**దౌల్తాబాద్, జులై 5 ప్రభాతవార్త :**
జాతీయ ఆహార భద్రత పథకం కింద దౌల్తాబాద్ మండలానికి 40 కేజీల రాగి విత్తనాలు వచ్చినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో రైతులకు ఆమె రాగి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగులతో రక్తపోటు, గుండె పోటు, మధుమేహం లాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేరి వెంకట్‌రెడ్డి, ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ భీములు, ఏఈవోలు సాయిరాం, శ్రీపతిరెడ్డి, వైష్ణవి, ప్రమీల, యంఏసీఎస్ సంస్థ బుగ్గప్ప, గోపాల్, రైతు సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**దౌల్తాబాద్, జులై 5 ( ప్రభాతవార్త):**
పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం కార్మికులు ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. కనీస వేతనాలు అమలు చేస్తూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కురుమని సాయిలు, సాయిదాస్, రాములు, మల్కయ్య, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విచారణకు ఆదేశించిన కలెక్టర్

**బషీరాబాద్,జూలై 05,ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో అన్యమత ప్రచారం చేసిన ఓ ఉపాధ్యాయుడిపై పలు పత్రికల్లో వచ్చిన వాస్తవ కథనాలపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి విచారణకు ఆదేశించారు.పూర్తి వివరాల్లోకి వెళితే బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ ప్రభుత్వ పాఠశాలలో విధుల నిర్వహించిన కుర్కు రత్నం.( రెండు నెలల క్రితం సస్పెండ్ నోటిసు అందుకున్నారు.) విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పల్సింది పోయి అన్యమత ప్రచారం,బ్రాహ్మణ కులాన్ని దూషించటం.బాలికల పట్ల తరగతి గదిలో అసభ్యకరంగా ప్రవర్తించిన తీరిపై విద్యార్థుల తల్లిదండ్రులు జనవరి 5వ తేదీన బషీరాబాద్ మండల విద్యాధికారికి,జిల్లా విద్యాధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అప్పట్లో అధికారులు విచారణ జరిపి వదిలేయటంతో జిల్లా కలెక్టర్ దీనిపై పూర్తి విచారణ జరిపి ఉపాధ్యాయుడు కుర్కు రత్నంపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు.

### ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నమో ఆరోగ్యమస్తు

**-పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**

**కొత్తూర్, జూలై 5, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండల పరిధిలోని తీగాపూర్, తిమ్మాపూర్, పెంజర్ల, కొడిచర్ల, స్టేషన్ తిమ్మాపూర్ గ్రామాలలో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నమో ఆరోగ్యమస్తు కార్యక్రమ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈసందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ మాట్లాడుతూ.... ప్రజల నుంచి ముఖ్యంగా వయోజనుల నుంచి విశిష్ట స్పందన లభిస్తుందన్నారు. 30రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామాల్లో పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న 1050మందికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌నాయక్, శ్రీశైలం, సుభాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, గణేష్, కిరణ్, యాదయ్య, మోహన్‌రెడ్డి, శేఖర్, అంజయ్యాచారి, శ్రీకాంత్‌రెడ్డి, శివశంకర్, రమేష్, శేఖర్, జంగయ్య, మాధవులు, శివ, బీజేపీ సీనియర్ నాయకులు నరసింహ్మాగౌడ్, మల్లేష్, రణదీర్, శ్రీశైలం, రాఘవేందర్‌రెడ్డి, రవితేజ, కుమార్, శ్రీనివాస్, రాఘవేందర్, రమేష్, అనిల్, రవి, అమరేందర్, మహేష్, రాము, వివిధ గ్రామాల బీజేపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం